# దివ్యాంగుల దైవం సీఎం కేసీఆర్

ఇల్లెందు, నవంబర్ 24: కుటుంబంలో సంపాదించే వ్యక్తులు లేని వారి కోసం సాయంగా నిలిచేందుకు తెలంగాణ ప్రభుత్వం ఆసరా పింఛన్ పథకాన్ని ప్రాంభించింది. ఈ పథకంలో దివ్యాంగులు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, బీడీ, గీత కార్మికులు, హెచ్ఐవీ ఎయిడ్స్ ఉన్న వారు లబ్ధి పొందుతున్నారు. ముఖ్యంగా దివ్యాంగుల పరిస్థితి మిగతా వారికంటే భిన్నమైంది. కుటుంబంలో, సమాజంలో నిరాధారణకు, చిన్నచూపునకు గురవుతున్నారు. ఏమి చేయలేని నిస్సాహాయ స్థితిలో ఉన్న దివ్యాంగులంటే అందరికి అలుసే. దీంతో వారు ఆత్మనూన్యత భావంతో కుమిలి పోతున్నారు. మానసిక ఒత్తిడికిలోనై అనేక మంది ఆత్మహత్యలు చేసుకున్న సందర్భాలున్నాయి. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ హయాంలో వారిని పట్టించుకున్న వారేలేరు.

తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత 2014 ఎన్నికల సమయంలో కేసీఆర్ ఇచ్చిన హామీ మేరకు ఈ పెన్షన్ పథకాన్ని తీసుకొచ్చారు. దేశంలో అత్యధికంగా 40 లక్షలకు పైగా ఆసరా పింఛన్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ. అందులో 5లక్షల 20వేల మంది దివ్యాంగులు లబ్ధి పొందుతున్నారు. రాష్ట్రంలో దిక్కులేని వారికి దేవుడే దిక్కులా మారారు ముఖ్యమంత్రి కేసీఆర్. దివ్యాంగులకు ప్రత్యేక గుర్తింపునిచ్చి పింఛన్ అందిస్తున్న కేసీఆర్ నేడు వారికి దైవమయ్యారు. అభద్రత భావంలో ఉన్న తమను అక్కున చేర్చుకున్న ఉద్యమనేత, మానవతావాది కేసీఆర్‌కు జీవితాంతం రుణపడి ఉంటామంటున్నారు. గతంలో ఇచ్చిన రూ. 3,016లను పెంచుతూ ఈ ఏడాది జూలై 23న రూ. 4,016లు ఇవ్వాలని ప్రభుత్వం జీవో జారీ చేసింది. దీంతో నియోజకవర్గంలో సుమారు వెయ్యి మంది దివ్యాంగులకు లబ్ధి చేకూరింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేయనున్న గృహలక్ష్మి పథకంలో 5శాతం రిజర్వేషన్, సొంత జాగ ఉన్న దివ్యాంగులకు రూ.3లక్షలు అందిస్తామని ఆగస్టు 1, 2023ను ఉత్తర్వులు ఇచ్చింది. దీంతో దివ్యాంగుల బతుకుల్లో కొత్త వెలుగులు రానున్నాయి. ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయాల వల్ల గౌరవంతో బతుకుతున్నారు. వారికి బతుకుపై నమ్మకమొచ్చింది. ఈ నెల 30న జరుగు ఎన్నికల్లో కారు గుర్తు ఓటు వేయాలని వారు స్వచ్ఛందంగా గ్రామాల్లో ప్రచారం నిర్వహిస్తుండటం విశేషం.

**రూ. 6వేలకు పెంచుతామని మ్యానిఫెస్టోలో ప్రకటించిన కేసీఆర్**

దివ్యాంగుల జీవితాల్లో వెలుగులు నింపిని ముఖ్యమంత్రి కేసీఆర్ మరోసారి వారికి గుర్తుండి పోయేలా కానుక ఇవ్వబోతున్నారు. ఈనెల 30న జరగనున్న ఎన్నికల సందర్భంగా సీఎం విడుదల చేసిన మ్యానిఫెస్టోలో దివ్యాంగుల పింఛన్ రూ.6వేలకు పెంచబోతున్నానని ప్రకటించారు. ఇప్పుడిస్తున్న రూ.4,016లను దశల వారీగా ఐదేళ్లలో సంవత్సరానికి ఐదు వందల చొప్పున ఇస్తూ రూ.6వేలు పెరుగుతాయి.

**కరోనా సమయంలో కూడా ఆగని సాయం..**

కరోనా కష్టకాలంలో ప్రభుత్వానికి పెను భారంగా మారిన ఆర్థిక స్థితి సమయంలో కూడా ముఖ్యమంత్రి కేసీఆర్ దివ్యాంగులకు మాత్రం ఆపలేదు. ప్రభుత్వ అధికారుల ద్వారా బియ్యం, మెడికల్ కిట్లు, నిత్యావసర వస్తువులు, కూరగాయలు, బియ్యం అందించారు. దివ్యాంగుల కోసం ఇంతలా శ్రద్ధ తీసుకున్న ముఖ్యమంత్రి దేశంలో ఎవరూ ఉండరంటే అతిశయోక్తి కాదు.

## మానవత్వం ఉన్న ముఖ్యమంత్రి కేసీఆర్



ముఖ్యమంత్రి కేసీఆర్ ఏ పథకం ప్రారంభించినా అందులో మానవీయ కోణం ఉంటుంది. ఓట్ల కోసమో, స్వార్థం కోసమో అసలే ఉండదు. ప్రజా, సామాజిక అవసరం లేకుండా అసలు నిర్ణయం తీసుకోరు. సమాజంలో ఎవరూ పట్టించుకోని అభాగ్యులైన దివ్యాంగులను అక్కున చేర్చుకొని అనేక విధాలుగా ఆదుకున్న ముఖ్యమంత్రి మానవతావాది. పింఛన్ పెంచడమే కాకుండా వారి అవసరాలు వారు తీర్చుకోవాలని ట్రై సైకిళ్లను అందించారు. రానున్న కాలంలో పింఛన్ రూ.6వేలకు పెంచనున్నారు. దివ్యాంగులు ఎవరిపై ఆధారపడకుండా బతికేందుకు సాయం అందిస్తున్నారు ముఖ్యమంత్రి కేసీఆర్. దివ్యాంగులు ప్రభుత్వానికి అండగా ఉండి ఈ ఎన్నికల్లో నన్ను ఆశీర్వదించాలి.

**- బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ**

## పింఛన్ ఇచ్చి ఆదుకున్న కేసీఆర్‌తోనే మేము



పింఛన్ ఇచ్చి ఆదుకున్న ముఖ్యమంత్రి కేసీఆర్ తోనే నేనుంటా. రూ.4,016లు ఇస్తున్న ముఖ్యమంత్రి నాకు పెట్రో ట్రై సైకిల్ ఇచ్చి ఆదుకున్నారు. ఎవరూ నన్ను పట్టించుకోలేదు. మాది పేద కుటుంబం. ఇప్పుడు కొంత భరోసా వచ్చింది. అందుకే ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ హరిప్రియ కారు గుర్తుపై ఓటు వేస్తాను.

**- లాల్ సాహెబ్, సత్యనారాయణపురం, ఇల్లెందు**

## రోడ్డు మీదకు రాలేక పాయాను



ఎటువంటి రవాణ సదుపాయంలేక ఇంట్లోనే మగ్గిన. మా గ్రామానికి ఇల్లెందు పట్టణానికి ఆరు కిలోమీటర్ల దూరం. ఏ అవసరమున్నా ఇతరుపై ఆధారపడాల్సిందే. కానీ ముఖ్యమంత్రి కేసీఆర్ మా బాధలను తెలుసుకొని ట్రై సైకిళ్లను అందించారు. దీంతో నేను స్వయంగా పట్టణానికి వస్తున్నా. కేసీఆర్ దేవుడిలా కనిపిస్తుండు. ఆయనను ఎన్నటికీ నేను, నా కుటుంబం మరవదు. ఈ ఎన్నికల్లో కేసీఆర్ సారు మళ్లీ ముఖ్యమంత్రి కావాలి.

**- గుగులోత్ కమల్, వేపలగడ్డ తండా, ఇల్లెందు మండలం**

## ఎమ్మెల్యే ఎంతో సాయం చేశారు



మా ఇబ్బందులను గ్రహించిన ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ జిల్లా కేంద్రం నుంచి ట్రై సైకిళ్లను తెప్పించి అందజేశారు. కరోనా సమయంలో ప్రభుత్వం మందులు, బియ్యం, ఉప్పు, పప్పులు అందించింది. ఆ సమయంలో సీఎం కేసీఆర్ ఒక్క నెల కూడా పింఛన్ ఆపకుండా ఇచ్చారు. ముఖ్యమంత్రి, ఎమ్మెల్యేకు రుణపడి ఉంటాను. ఈ ఎన్నికల్లో హరిప్రియకు మద్దతిస్తాను. మా దివ్యాంగులందరితో కారు గుర్తుపై ఓటు వేయిస్తాను.

**- కామెల్ల ఐజాక్, 14 నంబర్ బస్తీ, ఇల్లెందు**

## వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో హరిప్రియ దంపతుల ప్రత్యేక పూజలు



ఆలయంలో పూజలు చేస్తున్న హరిప్రియ, హరిసింగ్‌నాయక్ దంపతులు

టేకులపల్లి, నవంబర్ 24: స్థానిక వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమంలో ఇల్లెందు నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ హరిప్రియానాయక్, ఏఎంసీ చైర్మన్ హరిసింగ్‌నాయక్ దంపతులు శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు. ఆలయంలో సోమలింగేశ్వరస్వామి, జంటనాగులు, అభయాంజనేయస్వామి, సరస్వతి దేవతల శిలా విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలు జరిగాయి. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ జాలాది అప్పారావు, బీఆర్ఎస్ నాయకుడు ధారవత్ బాలాజీనాయక్, ఆలయ కమిటీ అధ్యక్షుడు ధర్మపురి శ్రీనివాసచారి, సభ్యులు బ్రహ్మాచారి, బిక్షమయ్య, రాధాకృష్ణ, నోముల భానుచందర్, గ్రామస్తులు జర్పుల రాజేందర్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు బోధన మెరుగు పర్చుకోవాలి

టేకులపల్లి, నవంబర్ 24: ఉపాధ్యాయులు బోధన మెరుగు పర్చుకోవాలని డీఈవో వెంకటేశ్వరాచారి అన్నారు. శుక్రవారం మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను, సుక్కలబోడు ప్రాథమిక పాఠశాల, ఎంపీపీఎస్ మద్దిరాలతండా పాఠశాలను సందర్శించారు. ఉపాధ్యాయుల హాజరు, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థుల సామర్థ్యాలను తెలుసుకున్నారు. ఎల్ఆర్ఎస్ యాప్ అటెండన్స్‌ను ఉపాధ్యాయులు సక్రమంగా తీసుకోకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. 4, 5వ తరగతి చదువుతున్న పిల్లల్లో కనీస సామర్థ్యాలు లేకపోవడంతో అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రాథమిక పాఠశాలలో తొలిమెట్టు లక్ష్యాన్ని చేరుకునే విధంగా అందరూ పని చేయాలన్నారు. కార్యక్రమంలో సీఎంఎస్ కే సైదులు, భాస్కర్‌రావు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## ఆంగ్ల భాషపై పట్టు సాధించుకోవాలి

ఇల్లెందు రూరల్, నవంబర్ 24: నేటి పోటీ ప్రపంచంలో పోటీతత్వాన్ని పెంచుకోవడానికి ఆంగ్లభాషపై పట్టు సాధించుకోవాలని ఆంగ్ల భాష సహాయక ఆచార్యులు తోడేటి రాజు అన్నారు. శుక్రవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు ఆంగ్ల భాషపై నైపుణ్యాన్ని, మెలుకువలను నేర్పించారు. ఆయన మాట్లాడుతూ ఆంగ్ల భాషపై నైపుణ్యం పెంపొందించుకోవడం చాలా సులువన్నారు. ఆచరణాత్మక చిట్కాలు, వ్యూహాలను అనుసరించి భాషను తేలికగా నేర్చుకోవచ్చన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ బిందుశ్రీ, కోఆర్డినేటర్ కిరణ్‌కుమార్, అకడమిక్ కోఆర్డినేటర్ శేఖర్, చెంచు రత్నయ్య, ఇంద్రాణి, రమేశ్, సరిత, సురేందర్, రాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నమ్ముకుని వచ్చిన వారిని కాపాడుకుంటాం







టేకులపల్లి:పార్టీలో చేరిన వారితో హరిప్రియ, ఇల్లెందు:ఓట్లు అభ్యర్థిస్తున్న మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ రమ, ప్రచారం చేస్తున్న మడత వెంకట్ గౌడ్, కౌన్సిలర్ సరిత

**బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ హరిప్రియ**

టేకులపల్లి, నవంబర్ 24: మండలంలోని కొత్తతండా (జీ)గ్రామ పంచాయతీ మంగ్యాతండా గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నుంచి 20మంది కొత్తతండా బీఆర్ఎస్ నాయకుడు బానోత్ శంకర్‌నాయక్ ఆధ్వర్యంలో శుక్రవారం ఇల్లెందులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాయలంలో బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ హరిప్రియానాయక్ సమక్షంలో చేరారు. వారికి హరిప్రియ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నుంచి బీఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. పార్టీని నమ్మి వచ్చిన ప్రతి ఒక్కరినీ కంటికి రెప్పలా కాపాడుకుంటామని, సమున్నత స్థానం కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు బానోత్ శంకర్‌నాయక్, మాలోత్ పూల్‌సింగ్‌నాయక్, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

**19, 20వ వార్డులో ప్రచారం**

ఇల్లెందు, నవంబర్ 24: రాష్ట్రంలో మూడోవసారి కేసీఆర్ ముఖ్యమంత్రి కావలంటే ఇక్కడ బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ హరిప్రియను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మడత వెంకట్‌గౌడ్ కోరారు. శుక్రవారం పట్టణంలోని 19, 20వ, వార్డుల్లో హరిప్రియ గెలుపును కాంక్షిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పేదల కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి కేసీఆర్ పట్టణ అభివృద్ధి కోసం హరిప్రియకు పూర్తి సహకరించారన్నారు. వందల కోట్ల నిధులతో పట్టణ రూపురేఖలను మార్చిన ఘనత హరిప్రియకే దక్కుతుందన్నారు. మున్సిపాలిటి సర్వతోముఖాభివృద్ధికి పాటుపడిన హరిప్రియను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రచారంలో మున్సిపల్ మాజీ చైర్మన్ మడత రమ, కౌన్సిలర్ కొండపల్లి సరిత, కోటేశ్వరావు, మురళి, నారాయణ, రవిశంకర్, మునాఫ్, కమల్ కోరి, లాల్‌సింగ్, స్వామి, అంజి, ఎటూజెడ్ శ్రీను, దివ్యాంగులు పాల్గొన్నారు.

**దివ్యాంగుల ర్యాలీ..**

హరిప్రియను గెలిపించాలని కోరుతూ దివ్యాంగులు శుక్రవారం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ నాయకుడు తెళ్ల ప్రవీణ్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ దివ్యాంగులను ఆదుకున్న దేవుడన్నారు. పెన్షన్‌లు పెంచి మాకు బతుకునిచ్చారని కొనియాడారు. హరిప్రియ మాకు ట్రై సైకిళ్లు ఇప్పించారన్నారు. హరిప్రియ గెలుపు కోసం మేమందరం కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నాదెండ్ల శ్రీనివాసరెడ్డి, దివ్యాంగుల సంఘ నాయకులు రాజేందర్, రామోజీ, నవీన్, రాజ్‌కుమార్, రవి, రాము, చారి పాల్గొన్నారు.

**టేకులపల్లి మండలంలో...**

టేకులపల్లి, నవంబర్ 24: ఇల్లెందు బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ హరిప్రియానాయక్ గెలుపు కోసం మండలంలో నాయకులు ప్రచారం నిర్వహించారు.శుక్రవారం బొమ్మనపల్లి, ముత్యాలంపాడు క్రాస్‌రోడ్డు, శాంతినగర్, గొల్లపల్లి, చింతలంక, రావులపాడు గ్రామాల్లో పార్టీ మండల అధ్యక్షుడు బొమ్మెర్ల వరప్రసాద్‌గౌడ్, మహిళ నాయకురాలు ఆమ్మెడ రేణుక ఇంటింటి ప్రచారం చేశారు. కారు గుర్తుకు ఓటు వేసి హరిప్రియను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈవీఎంలో కారు గుర్తు చూపుతూ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అభిమానులు పాల్గొన్నారు.

**ఇల్లెందు రూరల్‌లో..**

ఇల్లెందు రూరల్, నవంబర్ 24: మండల పరిధిలోని మోదుగులగూడెం, మర్రిగూడెం, బొజ్జాయిగూడెం గ్రామాల్లో శుక్రవారం బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను చైతన్యపరిచారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగాల రాజేందర్, మండల ప్రధాన కార్యదర్శి ఖమ్మంపాటి రేణుక మాట్లాడుతూ కుట్రలు, కుతంత్రాలను ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. గ్రామాల్లోకి ప్రచారాలకు వెళ్తే ఈ నెల 30న బీఆర్ఎస్‌కు ఓటేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు గ్రామస్తులు పేర్కొంటున్నారన్నారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.





ఇల్లెందు రూరల్: ప్రచారం చేస్తున్న నాయకులు, టేకులపల్లి: ప్రచారం చేస్తున్న మహిళా నాయకురాళ్లు